### ఆత్మ సంబంధమైన కట్టడపు రాయి నెం : 27

# క్రీస్తులో (వాక్యముతో) లంగరు వేయబడుట

## (Anchored in christ, the word)

హెబ్రీ 6:18-20, "మన యెదుట ఉంచబడిన నిరీక్షణను చేపట్టుటకు శరణాగతులమైన మనకు బలమైన ధైర్యము కలుగునట్లు ప్రమాణము చేసి వాగ్దానమును ధృడపరచెను. ఈ నిరీక్షణ నిశ్చలమును, స్థిరమునై, మన ఆత్మకు లంగరు వలెనుండి తెరలోపల ప్రవేశించుచున్నది. నిరంతరము మెల్కీసెదెకు క్రమము చొప్పున ప్రధాన యాజకుడైన యేసు అందులోనికి మన కంటే ముందుగా మన పక్షమున ప్రవేశించెను".

ఒక మంచి సేవకుడు కొద్ది క్షణముల క్రితము నాతో ఇలా అన్నాడు, "బ్రదర్ బ్రైన్హాం, కేవలము ప్రభువుయొక్క సంతోషమును నేను నా హృదయములో పొందగలిగినట్లైతే.."

నేనన్నాను, "కుమారుడా, ఉజ్జీవము ముగిసిపోయినది. చూశారా? ఇప్పుడు స్టెబిలైజర్లు. (నిలకడగా ఉంచు సాధనము) ఓడమీద ఉంచబడియున్నవి. కాని మనకు తెలుసు, ఇదిగో ఆ అలకు అవతల, మనము ఒడ్డును సమీపించుచున్నాము. చూశారా? మనము ఒడ్డును సమీపించబోవుచున్నాము. స్థిరముగా నిలిచియుండండి, కేవలము వాక్యముతో నిలిచియుండండి, దేవునితో నిలిచియుండండి. నీవు ఎలా భావించి నప్పటికి, ఏది ఏమైనప్పటికి పరవాలేదు, వాక్యముతో తిన్నగా నిలిచియుండండి. దానిని స్థిరముగా ఉండనివ్వండి. మీరు మీ చుట్టూ వ్యాపించియున్న ఈ గొప్ప పెద్ద మేఘములను చూచినపుడు, మరియు రాబోవుచున్న తుఫానులు, అణుబాంబులు, వారు మాట్లాడుకొనుచున్న ప్రతిదానిని చూచినపుడు, మన స్టెబిలైజర్ (నియంత్రణా పరికరము) తిన్నగా వాక్యములోనికి యున్నది. అది ఇక్కడ యుండునని దేవుడు చెప్పాడు. మనము వాటిలో ప్రతిదానిని ఢీకొని వెళతాము. అవును. మనము తిన్నగా వాటికి పైగా వెళతాము. అవును, నిజముగా అవి మనలను ముంచలేవు. అవి మనలను ముంచజాలవు. మీరు మమ్మును సమాధిలో యుంచండి. మేము మరలా సమాధిలోనుండి బయటకు వస్తాము. దానికి కేవలము అక్కడయున్న దంతయూ అదియే. దానిని అక్కడే క్రింద భూమిలో యుంచే ఏ మార్గము లోకములో లేదు. వాటిలో ప్రతి దానిని మనము ఢీకొంటాము, కారణము మన ప్రధాన సైన్యాధిపతి అవతల నుండి మనలను

అది ఏమైయున్నప్పటికీ, దానిని రానివ్వండి, అది ఏమైనను, తప్పక అది ఏమైయున్నను, అది ఏ భేధమును కలిగించదు, యేసులో తిన్నగా అక్కడ మనము లంగరు వేయబడి యున్నాము. నేను జీవించనట్లైతే, నేను దేవుని మహిమ కొరకు జీవిస్తాను.

నేను చనిపోయినను, నేను దేవుని మహిమ కొరకు చనిపోతాను. నేను చేయగోరున దంతయూ కేవలము ఆయన మహిమకొరకే. అదంతయూ

ముగిసిపోయినపుడు, ఇక ఏమాత్రము నేను ఇక్కడ యుండను. ఆయన నా కొరకు కొనిన నా బహుమానము యొద్దకు నేను వెళతాను, నేను సంపాదించిన బహుమానము కాదు, కాని ఆయన నా కొరకు కొనిన బహుమానము, తన కృపను బట్టి ఆయన నాకిచ్చే బహుమానము (ప్రకటన 22:12) (1)

మరియు తిరిగి జన్మించిన క్రైస్తవుడు క్రీస్తుతో ముడివేయబడతాడు. బైబిలుయే ఆలంగరై యున్నది (1పేతురు 1:23). దానితో మనము ముడివేయబడి యున్నాము. సంఘ సంస్థలు, భిన్నమైన వన్నియు, సైన్సు, విద్యావేత్తలు, వారు కోరిన దానిని చెప్పనివ్వండి. వాక్యము దానిని చెప్పి, వాగ్దానము చేసియున్నంత వరకు, మనము దానితో ముడి వేయబడియున్నాము. మనలను దాని నుండి ఏదీ కదలనియ్యదు. అది నిజము. నిజముగా తిరిగి జన్మించిన క్రైస్తవుడు, వాక్యముతో నిలబడియుంటాడు. ఒక నిర్ణీతమైన కార్యమును అది చేయమని. చెప్పినపుడు, దానిని చేయవలసిన విధానమున్నప్పుడు, ఆరీతిగానే మనము తప్పక దానిని చేయవలసియున్నది. ఎవరు ఏది చెప్పినప్పటికి లెక్కకాను, దేవుడు చెప్పినది అదియే. మనము దానితో ముడి వేయబడియున్నాము, అదే క్రీస్తు కేంద్రీకృతమైన జీవితము.

అది ఓడకు లంగరైయున్నది. తుఫాను సమయములో ఓడ లంగరుతో కట్టబడి యుంటుంది. మరియు క్రీస్తు నీ సంపూర్ణతయై యున్నట్టైతే, నీవు ఆయనతో ముడి వేయబడియున్నావు, సంకట సమయములో నీవు ఓదను, బ్రద్దలగుటకు దానిని విడిచినట్లైతే, ఆది బండలకు గ్రుద్దుకొని బ్రద్దలైపోతుంది. కాని వారు ఏమి చేస్తారంటే లంగరును విడుస్తారు. ఎ అప్పుడు అడుగున బండల పునాధికి లోనికి వెళ్ళువరకు లంగరు దానిని ఈడ్చుకొని వెళు తుంది. ఇప్పుడు ఓడ లంగరుతో ముడి వేయబడియున్నది. అది ఓడకు సంపూర్ణతయై యున్నది. (2)

ఇప్పుడు ఈ బిల్డింగులో రోగులైన మీరు, కుంటివారు లేక దేవుని యొక్క అవసరగల వారు, మీరు నీతివంతులుగా తీర్చబడియున్నారని, ఆ విధమైన ప్రత్యక్షతను మీరు పొందినపుడు. (1 కొరింధీ 6:11), నీవు అడుగుచున్న దాని విషయములలో నీవు నిజముగా నీతిమంతుడుగా తీర్చబడినపుడు, మరియు తన్ను నిజముగా వెదుకు వారికి ఆయన ప్రతిఫలము దయ చేయు హెదని నమ్మియున్నట్లైతే (హెబ్రీ 11:6), నీతో లంగరు వేయబడి యున్న ఆ విశ్వాసము. నుండి ఏదియు ఎన్నడునూ నిన్ను వేరు చేయడు (రోమా 8:38-39), చూశారా? కాని మొదటగా అది మీకు బయలుపర్చబడవలసియున్నది. (3)

అబ్రహాము తన దేశమును విడిచి, పరవాశిగా బయలుదెరును, తన్ను తాను ఒకక యాత్రికునిగా ఒక బయట వ్యక్తిగా పిలుచుకొనెను (హెబ్రీ 11:8-10), చూడండి,

అబ్రహాము, మర్త్యులైన మనుషులందరివలె, ఒక అమర్త్యునివలె కాదు, ఒక తప్పుచేయని మనిషివలె కాదు, కాని అతడు ఎడతెగకుండా తప్పులు చేశాడు (అది 12:10–20, 20:1–18). అయితే అతడు ఎన్ని తప్పులు చేసినప్పటికి లెక్క కాదు, అతని లంగరు ఇంకనూ నిలిచియున్నది. ఏలయనగా అతడు వాగ్దానమును కలిగియుండెను. (4)

కాని నేను చెప్పుచున్నాను, దేవుని ఆత్మతో తిరిగి జన్మించిన ఒక నిజమైన ఒక పురుషుడు కాని, ఒక స్త్రీ కాని, గంటల తరబడి కూర్చొని దేవుని వాక్యములో నుండి త్రాగుతూ యుంటారు. నీవు స్వస్థతనొంది యున్నావని ఎరిగియున్నావు. ఈకార్యము పట్ట దేవుడు శ్రద్ధ వహిస్తాడని నీవు ఎరిగియున్నావు కారణమము ఆయన వాగ్దానము చేసియున్నాడు. (6)

దేవుడు దేనినో నీ హృదయములో చిన్నగా లంగరువేసి ఇలా అంటాడు, “ఇది అంతే”. దానిని పట్టుకొని యుందుము. అది దేవుని వాక్యమైమున్నది. నీలో దానిని ఋజువు చేయుదునని ఆయన వాగ్ధానమము చేసియున్నాడు. మరియు ఆయన వాక్యమును వాగ్ధానము చేసినట్లైతే, దానిని పట్టుకొనియుందుము. (7)

అదిగో, ఆ బండలో యున్న లంగరును నేను పట్టుకొని యున్నాను. తుఫానులు నామీదుగా పైకి క్రిందకు కొట్టుచూ అల్లాడుచున్నవి, కాని నాలంగరు పట్టుకొని యున్నది. అది క్రీస్తులో మరియు ఆయన వాక్యములో యున్నది. నీ వాక్యము సత్యమని నేను నమ్మియున్నాను.(8)

ఈ నిరీక్షణ నిశ్చలమును, స్థిరమునై, మన ఆత్మకు లంగరు వలె నుండి తెరలోపల ప్రవేశించుచున్నది. (హెబ్రీ 6:19)

నీవు ఎక్కడ నిలబడి యున్నావో యెరిగియుండక, ప్రతి విధమైన సిద్ధాంతముతో అలలవలె ఇటువైపు నుండి అటువైపుకు కొట్టబడక, ఇక్కడ దీని పక్షమున, అక్కడ దాని పక్షమున చేరవద్దు. బైబిలు చెప్పియున్నది, “మీరు స్థిరపర్చబడవలెనని నేను కోరుచున్నాను”, ఈ రోజు నేను ఇది, మరియు రేపు అది యైయెయున్నానని చెప్పుటకాదు. క్రీస్తు యేసులో మీ ఆత్మను లంగరు వేయుము. తిరిగి జన్మించండి, క్రీస్తు జీవము మీలో నివశించుచున్నది, మరియు ఏ విధమైన ఛాయ మాత్రమైన అనుమానము లేకుండా, మరణములో నుండి జీవములోనికి మీరు దాటియున్నారు (యోహాను 5:24). అదిగో మీ నిరీక్షణ అంతయు కల్వరిలో నిర్మించబడియున్నది. దేవుని ప్రేమ మీ హృదయముగుండా క్రుమ్మరించబడియున్నది. మరియు సత్యమై యున్నదని దేవుడు చెప్పు ప్రతి మాటను నీవు నమ్మియున్నావు. దానిలో ఏ భాగమునకైనను నీవు చనిపోవుటకు సిద్ధముగా యున్నావు, నా భావమును గుర్తించారా? నిశ్చయమును, నిలకడగాను యున్నది (9)

మిమ్మును మీరు లంగరు వేసికొనగోరినట్లైతే, ఆ వాక్యమును మీ హృదయములో లంగరు వేసుకోండి. పాపము చేయకుందునట్లు వాక్యమును నా హృదయములో దాచుకొని

యున్నానని దావీదు చెప్పాడు (కీర్తనలు 119:11). ఆయన శాసనములను అతడు మంచపు కోళ్ళపై వ్రాసియున్నాడు, మరియు ప్రతిచోట, చేతులకు వాటిని కట్టుకొనియున్నాడు, దేవుని వాక్యమును ఎల్లప్పుడు తనముందు ఉంచుకొని యున్నాడు (కీర్తనలు 16:8, ద్వితి 6:4– 9). అదే విధానము. ఎడతెగకుండా నీమనస్సును ఆయన వాక్యమునందు నిలుపుకొనుము... (10)

తుఫానులు చెలరేగనివ్వండి, నా లంగరు తెరలోపల పట్టుకొని యున్నది. ఈ దినమున సముద్రములో ఎందుకు మనకు ఇన్ని తుఫానులున్నవో చెప్పలేము. కాని నిలకడగా తెరలోపల పట్టుకొనియున్న లంగరును బట్టి నేను దేవునికి కృతజ్ఞుడను. ఆమె (ఓడ) కంపించుచుండగా.. దాని ప్రతి కదలిక ఆమెను సముద్రము యొక్క అడుగునకు పంపునట్లు కనబడుచున్నది, ఆయినను తెరలోపల నా లంగరుయున్నది. తెరలోపల నేను లంగరు వేయబడియున్నాను. (11)

ఒక చిన్న బాలుడు గాలిపటమును ఎగురవేయునట్లుగా యున్నది. “అది ఎక్కడ యున్నది”? అని అన్నారు.

అతడన్నాడు, “నాకు తెలియదు, కాని అది ఎక్కడో యున్నది, నేను దాని చివర భాగమును స్పృశించగలుగుచున్నాను”. అది అంతే. దేవుని వాక్యమును తీసుకొను ఒక స్త్రీ గాని, ఒక పురుషుడుగాని, నీవు దేనినో పట్టుకొని యున్నావు. నీలంగరు తెరలోపలనే పట్టుకొని యున్నది. తుఫానులు మరియు ప్రచండ వాయువులు దానిని అణిచి నలువైపుల దానిని కుదిలించవచ్చును, కాని నీవు లంగరు వేయబడియున్నావు. ఆమె(ఓడ) తిన్నగా పైకి దాని స్థలమునకు వెళుతుంది. నీవు పోరాడుచున్నావు. నీవు దానిని నమ్మబోవుచున్నావు.

నోవహు దానిని నమ్మియున్నాడు. నిశ్చయముగా, మరియు అతడు తన జీవితము కొరకైన దేవుని ఉద్ధేశ్యమును సంపాదించెను. నీ జీవితములో నీవు దేవుని ఉద్దేశ్యమును “సంపాదించవలెనని కోరుచున్నావా? అలాగైతే దేవుని వాక్యమును పొందినపుడు పట్టుదలను కలిగియుందుము. దానిని పట్టుకొనియుండుము. (వాగ్ధానమును, అది నీదైయున్నది. (12)

కల్వరినుండి నీ లంరును కత్తిరించవద్దు. దేవుని వాక్యమును పట్టుకొని యుండుము, ఏలయనగా, ఈ బండమీద నా సంఘమును కట్టుదును, దానితో నిలిచియుందుము (మత్తయి 16:13–18). (13)

నీవు వాక్యములో లంగరు వేయబడియున్నట్లైతే, మరియు వాక్యము నీలో లంగరు వేయబడి యున్నట్లైతే, నీవు వాక్యముతో నిత్యుడవైయున్నావు. ఆమెన్.

అది దాని అంతమునకు రావలసియున్నది. ఆ విషయములన్నియు కదిలిపోవుచున్నవి. వారు పిల్లర్ను ఎంత పెద్దగా నిర్మించి నప్పటికి లెక్కకాదు, అది తప్పక పడిపోవలసి యున్నది.

దేవుని వాక్యమునకు వ్యతిరేకముగా, భిన్నముగా యున్న కార్యములన్నియూ కదిలిపోవలసియు అవి దానికి స్థలమును ఇవ్వవలసియున్నది, కారణము వాక్యము జయోత్సాహముతో వచ్చుచున్నది. అక్కడ ఏదియు దానిని ఆపలేదు. దేవుడు దానిని చేసెనని చెప్పియున్నాడు.

ఆయన దానిని మాట్లాడినపుడు, భూమ్యాకాశములు గతించిపోయినప్పటికీ, ఆయన వాక్యము ఎన్నటికిని తప్పిపోదు (మత్తయి 24:35). ఆ వాక్యమును మీ హృదయములో దాచుకోండి. వాక్యమును ఎలా తీసుకొని దానిని వెరగనివ్వాలి.... నీ మనస్సులో ఎల్లప్పుడు దానిని యుంచుకొనుము (2 తిమోతి 2:8). ఏలయనగా అది ఎన్నడూ తప్పిపోదు. దేవుని వాక్యము ఎన్నడూ తప్పిపోదు. కారణము అది తప్పిపోదని ఆయన చెప్పియున్నాడు. కాబట్టి దాని మీద మనలను ఉంచుకొనవలెను. (10)

ఓ నా సోదరుడా, సహోదరి, ఇప్పుడు ప్రతి ఒక్కరు, దాని భావము ఏమైయున్నదో మీరు మెళుకువ కలిగియున్నారని నేను నమ్ముచున్నాను. చూశారా? కేవలము గమనించండి. క్రీస్తుకు దగ్గరగా నిలిచియుండండి. సువార్త సేవకుడిగా, నన్ను మిమ్ములను హెచ్చరించనియ్యండి... ఏ బుద్ధి హీనతను తీసుకోవద్దు. దేనినీ ఊహించవద్దు. నీ అంతరంగములోని అంతరంగము వాక్యమునకు లంగరు వేయబడు వరకు, నీవు తిన్నగా క్రీస్తులో యుందువరకు అక్కడే తిన్నగా నిలిచియుండుము. కారణము అది ఒక్కటే అక్కడకు వెళ్ళబోవుచున్నది.... మనము ఎన్నడూ జీవించి యుందని అతి మోసకరమైన యుగములో మనము జీవించుచున్నాము. (మత్తయి 24:24), (5)

కారణము వారు అభిషేకమును కలిగియున్నారు. మిగిలిన వారందరివలె వారు దేనినైనను చేయగలరు.

మీ జీవితమును శుభ్రము చేసుకోండి, మీ అప్పులను చెల్లించండి, ఎవరికి అచ్చియుండవద్దు. యేసు అన్నాడు, “ఇప్పుడు, మీ ఇంటి అర్జీ, మరియు అలాటివి అచ్చియుండవద్దని నా భావము కాదు. మీరు తప్పక దానిని చేయవలసియున్నది. మీ చేతులమీద నుండి వాటన్నిటిని కడిగివేసుకోండి. అన్ని విషయములను సరిచేసుకోండి. సిద్ధముగా యందండి. సిద్దపడండి. ప్రభువు నామములో గుర్తుంచుకోండి, ఏదో జరుగుటకు సమయమై యున్నది. (14)

స్త్రీ, పురుషులందరిని ఒప్పింపచేయుటకు, సమస్తమును చేయుటకు నేను ఎంతో తీర్మానము చేసుకొని యున్నాను. దీనిపట్ల నిశ్చయతను కలిగియుందండి! దేవుని ప్రేమ అత్యున్నతమైనదిగా నీలో లంగరు వేయబడక పోయినట్లైతే, ఏ విధమైన ఉద్రేకమును, అనుభూతిని నీవు తీసుకొనవద్దు. క్రీస్తే సర్వములో నీకు సర్వమై యున్నాడని, నీ యెడమవైపునకు కూడా నీ చెంపను త్రిప్పగలవో లేదో గట్టిగా నిశ్చయించుకో. సోదరుడా దానిని నీవు తప్పి పోవద్దు. (15)

**=వటవతీవఅఎవం:**

1. క్రీస్తు తన సొంత వాక్యములో బయలుపరచబడెను. పేరా 155–157.
2. సంపూర్ణత (631201%వీ%) పేరా 66o68.
3. నేను వినియున్నాను, అయితే ఇప్పుడు నేను చూచుచున్నాను. పేరా 57.
4. మహా అధిపతియైన మెల్కీసెదెకు. పేరా 48.
5. నిజ ప్రవక్త యొక్క ఒక మార్గము. పేరా 92.
6. దేవుడు ఏర్పరచిన మార్గము (56–0108) పేరా 22..
7. మార్పు లేనిదేవుడు (60–0326) పేరా 16.
8. ప్రాతినిధ్యమువలన శిక్షా విధి (60–1113) పేజి 27.
9. ఆయన తనకుతానే ప్రయాణం చేసెను. పేరా 230.
10. స్పష్టము కాని బూరధ్వని (63–0114) పేరా 35+37.